అభివృద్ధికే ఆదర్శం జగన్ : ఎమ్మెల్యే కన్నబాబు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ఐదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని విశేషంగా అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శ ముఖ్య మంత్రిగా నిలిచిన నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టీఫెన్ ఆనంద్ ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ సత్య నారాయణ సహకారంతో జయహో రథసారథి రాష్ట్ర అధ్యక్షుడు ఏలేటి వాసు తమ సంఘ సభ్యులు సుమారు 100 మందితో కలిసి వైసీపీ జెండా కప్పుకున్నారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట వైద్యనగర్‌లోని క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో కన్నబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన జయహో రథసారథి రాష్ట్ర అధ్యక్షుడు ఏలేటి వాసు మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేయడంతో పాటు రవాణా రంగం పై ఆధారపడి జీవిస్తున్న ఒక టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయు లుకు అనంత పురం జిల్లా సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వడంపై జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లంతా వైసీపీకి మద్దతు తెలుపున్నామన్నారు. వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టీఫెన్ ఆనంద్, తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ సత్య నారాయణ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాకినాడ జిల్లా క్వారీ లారీ వర్కర్స్, జయహో రథసారథి సంఘం తరపున వైసీపీ వైపు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ ఐదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని విశేషంగా అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శ ముఖ్య మంత్రిగా నిలిచిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, మరల ముఖ్యమంత్రిని చేసుకో వాల్సిన బాధ్యత మనందరి పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్, జడ్పీటీసీలు నురుకుర్తి రామకృష్ణ, యాళ్ళ సుబ్బారావు, ఎంపీపీ గోపిశెట్టి పద్మజాబాబ్జి, వైసీపీబీసీ సెల్ రీజ నల్ కోఆర్డినేటర్ అల్లి రాజ బాబు, కాకినాడ జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి గిరీష్, బీసీసెల్ కార్యదర్శి కోమలి సత్యనారాయణ, పెదపూడి సతీష్ కుమార్, మండల సేవా దళ్ అధ్యక్షులు ఎం కృష్ణంరాజు, రమణయ్యపేట గ్రామ సేవాదళ్ అధ్యక్షురాలు లక్ష్మీ, కొవ్వాడ ఉపసర్పంచ్ శ్రీనివాస్, కిషోర్, రంగారావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లారీ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - దేవరపల్లి : తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మం డలం దుద్దుకూరులో లారీ కార్మికులు వేతనాల పెంపు కోసం గత ఆరు రోజులుగా సమ్మె బాట పట్టారు. ఆరో రోజు కార్యక్రమంలో భాగంగా కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి కొండారెడ్డి దుద్దుకూరులో ఉన్న నిరసన శిబిరానికి వచ్చి తమ మద్దతు తెలియజేశారు. ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దు చేసిందని కార్మిక హక్కులను కాల రాసిందని హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకువచ్చి ప్రమాదం జరిగితే డ్రైవర్ కు రూ.10 లక్షలు జరిమానా ఏడు సంవత్స రాలు జైలు శిక్ష విధించే విధంగా చట్టాన్ని రూపొందించారని, అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని అన్నారు. కనీస వేతనాలు లేవని తమ హక్కుల కోసం సంఘటిత పోరాటాలే మార్గమని కార్మికులంతో సంఘటన పోరాడి తమ హక్కులు సాధించుకోవాలనిపిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలకు ఉద్య మించాలని అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని లారీ కార్మికుల చేస్తున్న పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ కే ఎస్ పి ఎస్ జిల్లా నాయకులు ఎం.జానరాజు వేమన ఫౌండేషన్ ఆచంట వరప్రసాద్ యూని యన్ నాయకులు ఆకాష్ ఏడుకొండలు సత్యనారాయణ కొండయ్య ఎం రామకృష్ణ యు ప్రసాద్‌రావు, యు రాజు, పి బాజీ, ఎస్ కే షఫీ పాల్గొన్నారు.

చైర్‌పర్సన్, కౌన్సిలర్ రాజీనామా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్‌ని కాదని మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బా రావుకు టికెట్ కేటా యించడం మొదటి నుండి ఏలేశ్వరంలో స్థానిక నాయ కులు ఇబ్బందిగా గురవుతున్నారు. వరుపుల సుబ్బారావుకి టికెట్ కేటాయించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ ఆయన గెలుపు బాధ్యతలు తీసుకుని స్థానిక రాజకీయాల్లో తల దూర్చడం ఏలేశ్వరం నాయకులకు నచ్చడం లేదు. ఈ విషయమే గతంలో రాజకీయాలకు దూరంగా ఉంటామని కౌన్సిలర్, చైర్ పర్సన్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. వరుపుల సుబ్బారావుతో పాటు పలు వురు వైసీపీ పెద్దలు చర్చలు జరిపి శాంతింపజేశారు. అయినా పరిస్థితి మారకపోవ డంతో చైర్ పర్సన్ అలమండ సత్యవతి, ఏడోవ వార్డు కౌన్సిలర్ వైసీపీ తుని ఎన్నికల పరిశీలకుడు గా కొనసాగుతున్న అలమండ చలమయ్య తన అనుచరులతో పాటు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు గురువారం తమ స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించి ప్రకటించారు. తమ రాజీనామాను వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబుకు అందజేశారు. రాజీనామా చేసిన వారిలో మాజీ ఎంపీపీ పాండ్రంకి అప్పారావు, ఎమ్మార్పీఎస్ నాయకుడు కాకాడ నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కడిం శెట్టి వాసు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు జామి ఆదినారాయణ, సింహాద్రి బ్రహ్మం, గూడవల్లి అర్జున, ఆకాశపు నూకరాజు, రామన్న, అప్పలరాజు వివిధ సంఘాల నాయకులు, అనుచరులు ఉన్నారు.

బీసీలకు న్యాయం అంటే ఉద్యోగాలు తొలగించడమా..

కంద్రిగ సర్పంచ్ నవదీప

విశాలాంధ్ర - కొత్తపేట : మాది బీసీలు పార్టీ బీసీలకు మేమే న్యాయం చేస్తాం అంటున్న టీడీపీ వారు బీసీ వ్యక్తికున్న ఉద్యోగాన్ని తొలగించారని కంద్రిగ సర్పంచ్ సాదే నవదీప ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మేరకు కంద్రిగలోని ఆమె స్వగృహం వద్ద గురువారం మాట్లాడారు. కంద్రిగలో వైయస్సార్సీపిలో చేరికల సందర్భంగా ఈనెల 24వ తేదీన స్థానిక ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్న సభకు నా భర్త శ్రీనివాస్ వెహికల్ పై తనను తీసుకువెళ్లి దూరంగా నిలుచున్నానని, ఈవిషయాన్ని ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారన్నారు. దాంతో తన భర్తను ఉద్యోగం నుంచి అధికారులు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా బీసీలపై టీడీపీ వారికి ఉన్న ప్రేమ అని ఆమె ప్రశ్నించారు. ఈ సమా వేశంలో ఏఎంసీ చైర్మన్ రెడ్డి రవి దేవి, మోడే కుర్రు సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు పితాని లక్ష్మి రామతులసి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 6/2024 and **I.A. No. 17/2024** in **O.S. No. 6/2024**

Between:

Sahni Pritam Singh and Others ***...Plaintiffs/ Petitioners***

AND

Guthula Padmavathi and Others ***...Defendants/ Respondents***

Pasupuleti Rambabu, S/o. Srirama Murthy, D.No. 70-4-40, Lalacheruvu, Rajamahendravaram. ***...4th Defendant/ 4th Respondent***

పై నెంబరు దావా O.S. No. 6/2024 మరియు I.A. 17/2024 Injunction Petition లు 4వ ప్రతివాది/ 4వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం దివి. 18-4-2024వ తేదీనకు పై కోర్టులో వాయిదా అయివున్నది. సదరు దావా మరియు పిటీషన్లలో D4 మరియు R4 లకు ఏమైనా అక్షేపణలున్న ఎడల వారు దివి. **18-4-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై శ్రీ కోర్టు వార్కి మనవి చేసుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారిచే దావాలోను, పిటిషన్‌లోను Exparte Orders Pass కాబడును.

CH.PRABHAKAR RAO
Advocate for Plaintiffs/ Petitioners
Rajamahendravaram

ఆసీలుకు వేలం పాట

విశాలాంధ్ర- తాళ్ళపూడి : మండల కేంద్రమైన తాళ్ళపూడి పంచాయతీ పరిధిలో ఆసీలు వసూల్ చేసేందుకు గురువారం వేలం పాట నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఆశా ఆలేఖ్య అద్వర్యం లో జరిగిన వేలం పాటలో గతం కంటే అదనం గా పదివేల రూపాయల అదనపు ఆదాయం చేకూరిందని తెలిపారు. రోజువారీ పాట ఆసీలు, వారం వారం ఆసీలుకు వేలం నిర్వహించగా, లక్ష 92 వేలు, డైలీకి 40వేలు రూపాయలు వారం పాటకు ఖరారు చేసినట్లు తెలిపారు.

సువిధ యాప్‌పై అవగాహన పెంచుకోవాలి

కలెక్టర్ కృతికాశుక్లా

విశాలాంధ్ర -కాకినాడ : రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారానికి అవసరమైన అన్ని అనుమతులను సువిధ యాప్ ద్వారా 24 గంటల్లో మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా కృతికాశుక్లా రాజకీయ పార్టీ ప్రతినిధులతో అన్నారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఇతర ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో సజావుగా పోలింగ్ జరిగేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ కోరారు. ఎన్నికల షెడ్యూల్, ఓటర్ల జాబితా, ఫారం 6, 7, 8లకు సంబంధించి దాఖలైన దరఖాస్తుల పరిష్కారం, ఈ-ఎపీక్ కార్డులు పంపిణీ, పోలింగ్ కేంద్రాలు, ఈవీఎంలు, వీవీపాడ్స్ వినియోగంపై ప్రజలకు అవగాహన, స్టోరేజ్ పాయింట్, కౌంటింగ్ కేంద్రాలు, కంట్రోల్ రూములు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అంశాలపై కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించారు. కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ తీసుకొచ్చిన మార్గదర్శకాలను, సూచనలను ప్రతి వారం రాజకీయ పార్టీ ప్రతినిధులకు సమావేశాలు నిర్వహించి వివరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మార్చి 22 నాటికి మొత్తం 16,14, 198 మంది ఓటర్లు ఉన్నారన్నారని ఆమె తెలిపారు. సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ అనుమతులను సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ యాప్‌లో నమోదైన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి 24 గంటల్లో అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఆమె వివరించారు. సువిధ యాప్ వినియోగంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్ట అమలుకు జిల్లాలో సీ-విజిల్ యాప్, పోలీస్, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటస్టిక్స్ సర్వేలన్స్ ఇతర బృందాలు నిత్యం పర్యవేక్షణలో ఉంటాయన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కృతికా శుక్లా కోరారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులపై నమోదైన కేసుల వివరాలు ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఈ కేంద్రాల వద్ద కేంద్ర బలగా లతో బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. పోలీస్ శాఖ నుంచి జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మూడు ప్రత్యేక బృందాలతో నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. చెక్‌పోస్టులు వద్ద నిఘా వ్యవస్థను పటిష్టపరిచి మద్యం ఇతర అంశాలపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తామని ఎస్పీ సతీశ్ కుమార్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూఅధికారి డి తిప్పేనాయక్, కాకినాడ డీఎస్పీ డా కె హనుమంతురావు, రాజకీయపార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వర రావు (వైసీపీ), గదుల సాయిబాబా (టీడీపీ), కె గంగాధర్(బీజేపీ), సబ్బారపు అప్పా రావు (బీఎస్పీ), ఎన్‌వివి సత్యనారాయణ (ఐఎన్సీ), వీరబాబు (సీపీఎం), ఎన్నికల విభాగం అధికారి జగన్నాధం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అమలుకు చర్యలు

ఐ.జీ అశోక్ కుమార్

విశాలాంధ్ర - కొవ్వూరు : ఎన్నికల ప్రవర్తన నియమావళిని పగడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏలూరు రేంజ్ ఇన్స్పెక్టర్ ఆఫ్‌జనరల్ జి.వి.జి. అశోక్‌కుమార్ అన్నారు. గురువారం కొవ్వూరు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ కొవ్వూరు టౌన్, రూరల్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి జిల్లా కలెక్టర్‌లతో ఆరు జిల్లాల ఎస్పీలు సమన్వయం చేసుకోవడం జరిగిందనీ అన్నారు. ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో వీఐపీలు, ప్రజా ప్రతినిధులు పర్యటించినప్పుడు సెక్యూరిటీ పరంగా బందోబస్తులు పక డ్బందీగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. డిసెంబర్ నెల నుంచే ఎన్నికల షెడ్యూలు విడుదల కాకుండానే ఎన్ఫోర్స్మెంట్ అమలు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఆరు జిల్లాల పరిధిలో 1842 నాన్ బెయిలబుల్ వారెంట్ ఎక్జిక్యూట్ చేశామన్నారు. ఐడి లిక్కర్, పులిసిన బెల్లం ఊట, ఎన్‌డీ పీఎల్ సీసాలు, టెట్రా ప్యాకెట్లు, డిపిఎల్ (గంజా), ఎన్‌డిపిఎస్, క్యాష్, ప్రీసియస్ మేటల్, ఫ్రీ బీస్ తదితరాలు చెంది 7489 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, 4067 మందిని అరెస్ట్ చేసి, రూ.15,53,74,279లు విలువ కలిగినవాటిని సీజ్ చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు ప్రభావాన్ని తగ్గించడానికి దాడులు మరింత తీవ్ర తరం చేశామన్నారు. ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సరళిపై పోలీసు సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంలో తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. జగదీష్ , కొవ్వూరు డివిజన్ డీఎస్పీ కే. సిహెచ్. రామారావు, కొవ్వూరు టౌన్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్ రావు, కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

ఆదిత్యలో ఉన్నత విద్యపై అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సూరంపాలెం ఎస్ఎసి , ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాండ్ ఫర్ నెక్స్ట్ జనరేషన్ "భావితరాల కోసం నిలబడదాం" ప్రత్యేక కార్యక్రమాన్ని మండల పరిధి మురారి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు పయోజన పరిశుభ్రత, ఉన్నత విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్‌తో పాటుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ అమ్మాజీ, ఇన్‌చార్జి సాయిబాబా అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ "కే తరుణ్ కుమార్" ఎన్ఎస్ఎస్ పివో డా ఏమ్ రఘునాథ్, ఎస్ గోపిసాయిరామ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

లక్ష్యంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

విశాలాంధ్ర - రాజానగరం : కేరళ రాష్ట్రంలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో ఇటీవలే జరిగిన శరీరాకృతి పోటీలలో(బెస్ట్ ఫిజిక్) తమ విశ్వవిద్యాలయం తరుపున పోటీలో పాల్గొన్న విద్యార్థి కోడూరి పవన్ బంగారు పతకం కైవసం చేసుకోవడం హర్షణీయమని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. మండలంలోని నన్నయ వర్సిటీలో గురువారం జరిగిన అభినందనసభలో వీసీ పద్మరాజు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని కాలికట్ విశ్వవిద్యాలయం నందు ఫిబ్రవరి 2 నుండి 4వ తేదీ వరకు జరిగిన 95 కేజీల విభాగంలో తమ అనుబంధ కళాశాలలైన పిఆర్ గవర్నమెంట్ కళాశాల కాకినాడకు చెందిన కోడూరి పవన్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడన్నారు. దేశం నలుమూలన తమ విశ్వవిద్యాలయం ఖ్యాతి మరోసారి ఎగరవేసిన పవన్ ఘనతను, కృషి పట్టుదల, సాధన చేసిన తీరును ప్రశంసించారు. ఉన్నత లక్ష్యాలతో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కీర్తి ప్రతిష్టలు దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా విద్యార్థులు తయారుకావాలన్నారు. విశ్వవిద్యాలయం తరపున రూ30,000 నగదును పవన్‌కుమార్‌కు అందజేశారు. గోల్డ్ మెడలిస్ట్ పవన్ కుమార్ మాట్లాడుతూ 2022 ఛండీఘడ్ యూనివర్సిటీలో జరిగిన పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించానని ఈ ఏడాది గోల్డ్ మెడల్ దక్కడం ఆనందంగా ఉందన్నారు. స్పోర్ట్స్ కోటాలో రైల్వే ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నానట్లు చెప్పారు. తన ప్రతిభను ప్రోత్సహిస్తూ సహకరిస్తున్న తలిదండ్రులకు, కళాశాల, యూనివర్సిటీ బృందానికి కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఆచార్య పి.సురేష్ వర్మ, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్.బి.రామ్ గోపాల్, పీడీ కె.వెంకన్నబాబు అధ్యాపకులు పవన్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

టీడీపీలోకి వైసీపీ సభ్యుల చేరిక



విశాలాంధ్ర - రావులపాలెం : మండలంలోని గోపాలపురం గ్రామంలో వైసీపీకి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు వాడపాలెం తన నివాసంలో కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు : పమ్మి జార్జీ, పల్లి గోపి, నేలపూడి మోహన రావు, అంబటి వీర్రాజు, పమ్మి బొజ్జి, పమ్మి తేజ, పల్లి సుబుద్ది, మెడగుబ్బల శివ, కంచర్ల వరప్రసాద్ తదితరులు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌గా నివాస్ నియామకం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కలెక్టర్‌గా జే.నివాస్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం రాష్ట్ర వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతవరకు కాకినాడ జిల్లాకు కలెక్టర్‌గా డా కృతికాశుక్లా బాధ్యతలు నిర్వహించారు. కృతికాశుక్లాకు 180 రోజులు ప్రసుతి సెలవు ప్రభుత్వం మంజూరు చేయడంతో కాకినాడ జిల్లా నూతన కలెక్టర్‌గా జే నివాస్‌ను నియమిస్తు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2022 ఏప్రిల్ నెల ఉగాది సందర్భంగా జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతనంగా ఏర్పడిన కాకినాడ జిల్లా తొలి కలెక్టర్‌గా కృతికాశుక్లా నియమితులైయ్యారు. ఆమె దాదాపు రెండేళ్ల పాటు కాకినాడ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ యస్.శ్రీధర్, ఐపీఎస్, ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నాటు సారాను నిర్మూలించేందుకు కొత్తపేట సబ్-డివిజన్, డీఎస్పీ, కెవి రమణ పర్యవేక్షణలో రావులపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలిచేరు గ్రామానికి చెందిన గోదావరి లంక ప్రాంతంలో నాటు సారా తయారీ కేంద్రాలపై ఆత్రేయపురం పోలీస్ స్టేషన్, సబ్-ఇన్స్పెక్టర్ యస్ శ్రీనివాసు వారి సిబ్బందితో గురువారం దాడులు నిర్వహించారు. సారా బట్టీలను ధ్వంసం చేసి అక్కడ నాటు సారా తయారు చేయుటకు నిల్వ చేసిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం : ఎస్పీ

విశాలాంధ్ర - కాకినాడ : ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించిన కాకినాడ జిల్లా పోలీసులు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాలతో, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన కేంద్రాలలో కేంద్ర పోలీస్ దళాలు, సివిల్ పోలీస్‌లు సంయుక్తంగా కవాతు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డా కె హనుమంతరావు ఆదేశాలతో, గురువారం పిఠాపురం సిఐ జి శ్రీనివాస్, ట్రైనీ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో గొల్లప్రోలు పోలీసు స్టేషన్ పరిధిలోని చెందుర్తి, కొడవలి మరియు చినజగ్గంపేట గ్రామాలలో కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక గొల్లప్రోలు పోలీసు స్టేషన్ పోలీసులు కవాతు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఠాపురం సీఐ శ్రీనివాస్, ట్రైనీ డీఎస్పీ ప్రమోద్ మాట్లా డుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కె లతా కుమారి ఆదేశాలతో, గురువారం జగ్గంపేట సిఐ ఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో కిర్లంపూడి పోలీసు స్టేషన్ పరిధిలోని పాత కృష్ణవరం, కొత్త కృష్ణవరం గ్రామాలలో కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక కిర్లంపూడి పోలీసు స్టేషన్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గం పేట సిఐ ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని తెలియజేశారు.

వైసీపీతోనే సంక్షేమపథకాల అమలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎంపీపీ, వైసీపీ నాయకుడు భావన్నా నారాయణరెడ్డి తెలిపారు. గురువారం కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం, చలమలశెట్టి సునీల్ దగ్గర నాగులపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీకి చెందిన కార్యకర్తలు సుమారు 30 మంది వైసీపీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ చేపడుతున్న సంక్షేమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో పిఠాపురం నుండి వంగా గీతను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కష్టపడతామని పేర్కొన్నారు. పేదల ప్రభుత్వాన్ని గెలిపించుకునే బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్తకు అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడిశెట్టి బుచ్చిరెడ్డి, ఉమ్మిడి జాను, సర్పంచులు నక్క మణికంఠ, అనిశెట్టి మోహన్ రెడ్డి, సుభాషిని, రామ్ కుమార్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సతీష్ రెడ్డి, పోలేటి ఏసు తదితర నాయకులు పాల్గొన్నారు.

మళ్లీ వైసీపీదే గెలుపు : వంగా గీతా

విశాలాంధ్ర - పిఠాపురం : రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం వల్ల మళ్ళీ వైస్సార్సీపీకి పట్టం కట్టనున్నారని పిఠాపురం వైస్సార్సీపీ అభ్యర్థి వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఇంటి దగ్గర ప్రేమ ఆప్యాయతలు లభిస్తున్నాయని, వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని మళ్ళీ ప్రజలు ఆశీర్వాదిస్తామంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఎన్నికల "కంట్రోల్ రూమ్" ఏర్పాటు

ఆర్వో జే వెంకటరావు వెల్లడి

విశాలాంధ్ర - కాకినాడ : మే 13న జరగనున్న ఎన్నికలకు సంబం ధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. వెంకటరావు తెలిపారు. మిలిటరీ రోడ్ శారదాదేవి ఆలయ ప్రాంతంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న రజక కమ్యూనిటీ హాల్ భవనంలో ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటయిందన్నారు. 24 గంటలూ నిరంతరాయంగా పనిచేసేలా మూడు షిఫ్ట్ లలో 12 మంది ఉద్యోగులు ఈ కంట్రోల్ రూమ్‌లో పని చేస్తారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు, సమస్యలు ఉంటే ప్రజలు ఈ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చునన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయం ఫోన్ నెంబర్ 0884-2349400కు సమాచారం అందజేయవచ్చునని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టవంతంగా అమలు చేసేందుకు ప్రజలు సహకరించాలని ఆర్వో కోరారు. ఈ కంట్రోల్ రూమ్ కేవలం ఎన్నికలకు సంబంధించి మాత్రమే ఏర్పాటు చేశామని ఆర్వో స్పష్టం చేశారు.

సాగు నీరందించండి

విశాలాంధ్ర - కాకినాడ : తాళ్ళరేవు మండలం పి. మల్లవరం పంచాయతీ చినతిప్ప, గ్రాంటు, పెద మడి కాపులు, రాజులు ఏరియాలకి సంబంధించి సుమారు 200 ఎకరాల వరి పంటకు సాగు నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు, గురువారం ఇరిగేషన్ అధికారులు వస్తున్నారు అని చాలా సేపు ఎదురు చూసినా అధికారులు స్పందించలేదు. అధికారులు తీరు నిరసిస్తూ పెద్ద ఎత్తున రైతులు గ్రాంట్ రోడ్ నినాదాలతో సాగునీరు ఇస్తారా- పురుగు మందు తాగమంటారా అని నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు చీఫ్ ఇంజనీర్ సతీష్ కుమార్, యస్ఇ జి శ్రీనివాస్, ఇఇ రామకృష్ణ, డిఇ హిమరత్నం, ఏఇ ఈశ్వర్‌లు ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వచ్చి చర్చలు జరిపారు. ఈసందర్భంగా రైతుల ప్రతినిధిగా స్థానిక నాయకుడు ధూళిపూడి వెంకటరమణ మాట్లాడుతూ అధికారులు ఇచ్చిన మాటకే రైతులు దాళ్వా పంట వేసుకోవడం జరిగిందని, కేవలం నెల రోజులు పాటు సాగునీరు అందించారని, తరువాత వంతులు వారి విధానం అమలు చేసి ఆరు వంతులు అయినా ఒకరోజు మాత్రమే నీరు అందిందన్నారు, ఈ సమయంలో అధికారులు 20 రోజులు పాటు సాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఓయన్జీసి పైపును రైతులు కోసం ఓపెన్ చేయించాలని డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూ పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, రైతులు కృష్ణ, శివ, మహేష్, ఏడుకొండలు, మావుళ్ళు, సూరిబాబు, సూరంపూడి నాగు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. కోరంగి ఎస్సై సతీష్ బందోబస్తు నిర్వహించారు. రైతు సంఘం సభ్యులు రాజబాబు, ఈశ్వరరావు, సింహాచలం,సత్యనారాయణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటర్లలో చైతన్యం కోసమే స్వీప్



విశాలాంధ్ర - ఆలమూరు : ఓటర్లలో చైతన్యం కోసమే స్వీప్ కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తున్నామని జిల్లా అభివృద్ధి అధికారి టీవీ.రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని ఆలమూరులో గురువారం స్థానిక తహశీల్దార్ డివిఎన్ అనిల్ కుమార్ సమక్షంలో ఓటు గుర్తింపు కార్డు, కొత్త ఓట్లు నమోదు, ఈవీఎం మిషన్ల పని తీరుపై అవగాహన కల్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని, బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. అలాగే ఏప్రిల్ 15వ తేదీలోపు కొత్త ఓట్లు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. ఎంపీడీవో మేరీ రోజ్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మురళి రాజుకు సత్కారం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ముదునూరి మురళీకృష్ణ నియమించిన సందర్భంగా, అమలాపురం నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు, అమలాపురం పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, టీడీపీ నాయకులు, అమలాపురం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ముదునూరి మురళికృష్ణం రాజును ఘనంగా సత్కరించారు.

కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సూచనలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో సీతానగరం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో గురువారం మండల వ్యవసాయశాఖ అధికారి సూర్య రమేష్ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ ఏడి మలికార్జునరావు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నిర్వహణపై వ్యవసాయ శాఖ అధికారులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఏ డి మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వచ్చే నెల నుంచి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలను తెరవడానికి చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. దీనిలో ఏ గ్రేడ్ రకం 75కేజీలు రూ.1652, మరో రకం రూ.1632 మద్దతు ధర నిర్ణయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దార్ మూర్తి, ఎమ్ఎస్ ఓ వందన, డిఆర్‌సిఏడిఎ జయ రామలక్ష్మి, విఏఏ తదితరులు పాల్గొన్నారు.

కరవాక-ఓడలరేవు వేలం ధర రూ.13,68,000



విశాలాంధ్ర - మామిడికుదురు : మండల పరిధిలోని కరవాక - ఓడల రేవు జాయింట్ రేవు వేలం పాట రూ.13 లక్షల 68 వేలు రూపాయలకి ఖరారు అయిందని సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వర రావు తెలిపారు. గురువారం కరవాక గ్రామ పంచాయతి కార్యాలయం లో జాయింట్ కమిటీ చైర్మన్ రేకాడి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన బహిరంగ వేలం పాటలో హెచ్చు పాట దారుడైన రేకాడి నాగరాజు రూ.13 లక్షల 68 వేల రూపాయలకి పాట హక్కులు సొంతం చేసుకున్నారు. ఈ వేలం పాట కాల పరిమితి 1-4-2024 నుండి 31-03-2025 అనగా ఒక సంవత్సరం కాల పరిమితిగా నిర్ణయించారు. ఈ వేలం పాటలో కరవాక సర్పంచ్ రేకాడి సత్యనారాయణ, ఎంపీటీసీ మల్లాడి వడ్డీ కాసులు, ఓడల రేవు సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ, ఎంపీటీసీ పి శ్రీలక్ష్మి, మామిడికుదురు, అల్లవరం ఈఓపిఆర్డీలు అడబాల శ్రీనివాసరావు, ఎంపీవీ సత్యనారాయణ, కరవాక, ఓడలరేవు కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వరరావు, అడబాల రామచంద్రమూర్తి, జాయింట్ కమిటీ సభ్యులు రేకపల్లి సత్యమూర్తి, కే శివన్నారాయన, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీని ఓటు ద్వారా తరిమికొట్టాలి

విశాలాంధ్ర-ఏలూరు: వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు ద్వారా తరిమికొట్టాలని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మూడో డివిజన్ తేదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లా

డుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన ఐదేళ్ల కాలంలో అవినీతి, అరాచకాలే తప్ప అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. సామాన్య ప్రజలపై అధిక ధరల భారం మోపి అప్పుల ఊబిలో దించారని మండిపడ్డారు. రాష్ట్రంలో యువతను నాశనం చేసే విధంగా గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని వాగ్దానం చేసి 5 సంవత్సరాల కాలంలో ఒక్క జనవరిలో కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు వచ్చే నెల మూడో తేదీన ఏలూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి ఆధ్వర్యంలో జరిగే ప్రజాగళం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ జాలా సుమతి బాలాజీ, టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, షేక్ రిజ్వానా సుల్తానా బేగం , వీర బత్తిన వనిత పలువురు మహిళలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర భవిష్యత్తును బాధ్యతగా స్వీకరించే కూటమిని గెలిపించుకోవాల్సిన తరుణం ఆసన్నమైనదని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని విద్యానగర్ పదవరోడ్డులో చేపట్టిన ప్రజా సంకల్పయాత్రలో టిడిపి,

జనసేన, బిజెపి, నాయకులకు కలిసి బడేటి చంటి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరినీ కలిసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు అయ్యే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్ర రక్షణ, జన చైతన్యం స్వేచ్ఛాయుత వాతావరణంతోనే సాధ్యమని, అది కూటమి సమిష్టి విజయంతోనే సాకారమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును బాధ్యతగా స్వీకరించే కూటమిని గెలిపించుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని పునరుద్ఘాటిం చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి వాసు, జనసేన ఏలూరు నగర అధ్యక్షులు నాగిరెడ్డి కాసినరేష్, రెడ్డి గౌరీశంకర్, విరంకి పండు, ఆధ్వర్యంలో 23 వ డివిజన్ ఇంచార్జ్ రెడ్డి రామకృష్ణ, 24వ డివిజన్ ఇంచార్జ్ కడియాల విజయలక్ష్మి, మాణిక్యాలరావు, సోమిశెట్టి రాము,రెడ్డి రాంబాబు ,కమిడి రమేష్ ,షేక్ సులేమాన్, చిట్టి బొమ్మ ఫణి,వేమూరి శ్రీధర్, బయ్యవరపు కుటుంబరావు ,జంపా నాగేశ్వరరావు,మందపల్లి పాలస్ వివిధ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిజాన్ని గెలిపిద్దాం

విశాలాంధ్ర-చాట్రాయి: నిర్భయంగా పనిచేసి....నిజాన్ని గెలిపిద్దామని..... ప్రతి మహిళా భువనేశ్వరి పోరాటా నికి మద్దతు నివ్వాలని తెదేపా చాట్రాయి మండల అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి కోరారు. గురువారం

మండలంలోని చీపురుగూడెం గ్రామంలో తన నివాసంలో ఆమె మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు అరెస్ట్ అయినప్పుడు తట్టుకోలేక మృతి చెందిన పార్టీ కుటుంబాలను పరామర్శిస్తూ నిజం గెలవాలి అని నినాదంతో పయనిస్తున్న భువనేశ్వరికి ప్రతి మహిళ అండగా నిలవాలని ఆమె కోరారు. కీ.శే. నందమూరి తారక రామారావు కూతురు, టిడిపి అఖిలభారత అధ్యక్షులు చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి చట్టసభలో జరిగిన అవమానం ఎన్నటికీ మరిచిపోలేనిదని అసెంబ్లీని కౌరవ సభగా మార్చిన వారి ఆటలను కట్టించాలంటే తెలుగుదేశం మిత్రపక్షాలు విజయ సాధించాలని అప్పుడే వారికి సరైన గుణపాఠం నేర్పినట్టు అవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ మండల నాయకులు బొట్టు లక్ష్మణరావు మాట్లాడుతూ నారా కుటుంబం పోరాటానికి మద్దతుగా చాట్రాయి మండలంలో తెలుగుదేశం పార్టీకి మెజారిటీ తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఎన్నికల కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-తణుకు: పట్టణంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టు కుని తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తల కోసం ఎన్నికల కార్యాల యాన్ని ప్రారంభించారు. రాగల కాలంలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యాలయం వేదికగా సమన్వయం చేసుకుంటూ ఉమ్మడిగా పనిచేసేలా అన్ని వనరులతో ఏర్పాటు చేసినట్టు తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేద్దామని

పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తు మీద, పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు మీద ఓటు చేద్దామని, తణుకు గడ్డమీద విజయ కేతనం ఎగురవేయాలని సూచించారు. మరో అతిథి, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ అన్ని వనరులతో ఎన్నికల కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రాబోయే కాలంలో తణుకు గడ్డమీద విజయో కతనం ఎగరవేద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్ కళాశాలకు ఎన్.బి.ఎ అక్రిడేషన్

విశాలాంధ్ర -భీమవరం: డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఎన్.బి.ఎ అక్రిడేషన్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో అభినందన సభలో కళాశాల అధ్యక్షుడు గోకరాజు వెంకట నరసింహరాజు మాట్లాడుతూ తమ కళాశాలలో మౌలిక సదుపాయాలు, సాంకేతిక పురోగతి, విద్యాభాసం

నాణ్యత తదితరాంశాలను మదింపు చేసుకుని ఎన్.బి.ఎ గుర్తింపు ఇచ్చిందని హర్షం వెలిబుచ్చారు. ఇప్పటికే నాక్ గ్రేడ్ సాదించిన తమ కళాశాల భవిష్యత్తులో మరిన్ని మైలు రాళ్ళు అధిగమిస్తుందని తెలిపారు. కళాశాల కార్యదర్శి గాదిరాజు బాబు మాట్లాడుతూ ఎన్.బి.ఎ అక్రిడేషన్ రావడంలో కృషిచేసిన సిబ్బందిని అభినందించారు. ఎన్.బి.ఎ అక్రిడేషన్ వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తమ కళాశాల సాంకేతిక విద్యలో అంచలంచెలుగా అభివృద్ధి పొందుతుందన్నారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను, విద్య ప్రమాణాలను, మౌలికవసతులను, ఉద్యోగావకాశాలను, నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ యం.అంజన్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.యస్. వర్మ, డీన్స్, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా రోగులకు వైద్య సేవలు అందించాలని డిహెచ్ఎస్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సంద ర్భంగా వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఆసుపత్రి

సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో సేవలు అందించాలన్నారు.ఈ మేరకు రక్త పరీక్షలు నిర్వహించు గదిని పరిశీలించి , రక్త పరీక్షలకు కావలసిన పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. స్థానికంగా పోస్టుమార్టం చేయడానికి కావలసిన గదిని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతోపాటు మెడికల్ అధికారి డాక్టర్ పి. వసుంధర డాక్టర్ ఎస్. జనార్దన్ స్వామి, డాక్టర్ ఎన్. హేమంత్ కుమార్, డాక్టర్ బి. సుధీర్, డాక్టర్ యెమిమా, ఎల్టి బి. శారా ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర-నరసాపురం: జనసేన పార్టీ సిద్ధాంతాలకు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు, బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై నరసాపురం నియోజకవర్గం లిఖితపూడి, సరిపల్లి గ్రామాలకు చెందిన ఎస్సి సామాజిక వర్గ సోదరులు దాదాపుగా 200 మంది నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, యడ్లపల్లి మహేష్, కొండ నాని, కుసుమ కిరణ్, కప్పల నిఖిల్, నల్లి నాగరాజు, బళ్ల హనుమంతు, ధర్మారావు, సుందర బాబు, నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

లిఖిత్‌రాజ్‌కు కొవ్వలి అభినందనలు

విశాలాంధ్ర-నరసాపురం: ఇటీవల జరిగిన గేట్ 2024 ఫలితాల్లో 526 వ ర్యాంకు సాధించిన పెదసింగు లిఖిత్ రాజ్ కు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అభినందనలు తెలియజేశారు. లిఖిత్ రాజు బాల్యం నుంచి చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచడమే కాకుండా గెట్ 2024 ఫలితాల్లో జాతీయస్థాయి ర్యాంకు సాధించడం అభినందనీయం అన్నారు. లిఖిత్ రాజ్ మన నర్సాపురం వాసి కావడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.

కొల్లేరు భూములను వ్యవసాయానికే ఉపయోగిస్తున్నాం

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు గ్రామంలో ఈనెల 24 వ తేదీ నుండి సుమారు 170 పట్టా భూములలో రైతులు 93 ట్రాక్టర్లు పెట్టి భూమి సాగు కొరకు దున్నకాలు చేస్తున్నారని అటవీ శాఖ అధికారులకు వారు రాత పూర్వకంగా ఇచ్చిన పత్రంలో వారు దున్నే భూమిని వ్యవసాయం కొరకు మాత్రమే ఉపయోగిస్తామని,చేపల చెరువులు చేయమని వ్రాశారని, నిడమర్రు గ్రామ రైతులు భూములలో చేపల చెరువుల కొరకు గట్లు వేసుకుంటున్నారని అటవీ శాఖకు అందిన సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు డి.ఎఫ్. ఓ.,హిమ శైలజ, బీఎఫ్. ఆర్. ఓ.,శ్రీ సాయి, ఎఫ్.ఆర్.ఓ, రామలింగచారి, 30 మంది అటవీశాఖ అధికారులు చేరుకున్నారు. వారి భూములకు సంబంధించిన సమాచారాన్ని , వారు సంప్రదాయక వ్యవసాయాన్ని చేపట్టేందుకు చేసేందుకు ఉన్న రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల్ని గురించి సమాచారాన్ని ఇవ్వవలసినదిగా కోరడమైనదన్నారు. వారు ఇచ్చిన రాత పూర్వకమైన ప్రతి లో వారు భూములను తిరిగి చేపల చెరువులు చేయమని రాసి ఇచ్చినారు. అటవీ శాఖ అధికారుల సమక్షంలో అగ్రికల్చర్ ఆఫీసర్, నిడమర్రు మండలం, అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజి అసిస్టెంట్, నిడమర్రు విలేజి సర్వేయర్, పంచనామా చేయడం జరిగిందని డిఎఫ్ఓ హిమసాయి చెప్పారు.



ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో వాహనాల పరిశీలన

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ఆంధ్ర, తెలంగాణ బోర్డర్ సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని గురువారం ఎస్ఇబి అడిషనల్ ఎస్పి ఎన్.సూర్యచంద్రరావు గురువార పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా రూ.50 వేలు నగదు మించి ఉంటే స్వాధీనం చేసుకుంటామన్నారు. మద్యం గంజాయి నాటు సారా అక్రమ రవాణాకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల నేపథ్యంలో పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. తనిఖీ కేంద్రం వద్ద సిబ్బందిని పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎస్ఈబి సీఐ పట్టాభి చౌదరి, ఎస్ఐలు శేఖర్ బాబు. జె. ఎలైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు వైసీపీకే ఉంది

విశాలాంధ్ర-వీరవాసరం: ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగే హక్కు వైసీపీకి మాత్రమే ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలం లోని పలు గ్రామాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను, ఇవ్వని హామీలను కూడా అమలు చేసి ప్రజలను



ఆదుకున్నారన్నారు. కరోనా సమయంలో కరోనా వైద్యాన్ని కూడా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా అందించినట్టు తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షల మందికి పైగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా, భీమవరం నియోజకవర్గంలో 15 వేల మందికి పైగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. అదే మాదిరిగా గృహ నిర్మాణాలకు 1 లక్షా 80 వేల నిధులను లబ్ధిదారులకు మంజూరు చేశామన్నారు. మరో ప్రక్క నవరత్న పథకాల పేరుతో ప్రతి కుటుంబానికి లక్ష నుండి 5 లక్షల వరకు లబ్ధి జరిగేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పథకాలను అమలు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, జేసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ కడలి ధర్మారావు, ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ క్రమశిక్షణ లేని పార్టీ

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం: వైసీపీలో క్రమశిక్షణ లేకుండా పోయిందని, అందుకే పార్టీకి రాజీనామా చేసినట్లు చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు . 2024 సార్వత్రిక ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

నిచ్చారు. వైసీపీకి రాజీనామా చేసి, మొట్టమొదటిసారిగా జంగారెడ్డిగూడెం వచ్చిన సందర్భంగా ఎలీజా తన కార్యాలయం వద్ద గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలిజా మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దామని, చిన్న చిన్న మనస్పర్థలు ఉన్నా సరి చేసుకుని, కలిసికట్టుగా అందరూ ముందుకెళ్లాలని సూచించారు. అందరికీ అందుబాటులో ఉంటామని, ప్రతి కార్యకర్తకు నాయకులకు, అండగా ఉంటామని అన్నారు. అనంతరం జంగారెడ్డిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పట్టణ నాయకులతో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు సత్యేంద్ర బాబు, పోలవరం చింతలపూడి నియోజక వర్గాల సమన్వయకర్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యేష్ట సతీష్ బాబు, పిసిసి అధికార ప్రతినిధి మద్దాల ప్రసాద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామసూరిరెడ్డి, ఏలూరు జిల్లా లీగల్ సెల్ చైర్మన్ బొడ్డు వాసు, వేగవరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి శ్రీనివాస్, జంగారెడ్డిగూడెం టౌన్ అధ్యక్షులు ప్రగల్లపటి కాశీ, కామవరపుకోట మండల అధ్యక్షులు ఆకుల ఏసుబాబు తదితరుల సమక్షంలో ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అని అన్నారు.

శాస్త్రీయ పేపర్ ప్రదర్శనలు

విజేతగా నిలిచిన మౌనిష

విశాలాంధ్ర-ఏలూరు: శాస్త్రీయ పేపర్ ప్రదర్శనలు సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల పీజీ రెండవ సంవత్సరం విద్యార్థిని కొండేపాటి మౌనిష విజేతగా నిలిచిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ మోజస్ తెలిపారు.ప్రతి సంవత్సరం జాతీయ ఇండియన్ సొసైటి

పెరియోడాంటోలజి పోస్ట్ గ్రాడ్యుయేషన్ కాన్ఫరెన్స్‌లో జరిగే శాస్త్రీయ పేపర్, పోస్టర్ ప్రదర్శనల్లో దేశంలోని అన్ని దంత వైద్య కళాశాలల్లోని పెరియోడొంటోలజి(చిగుళ్ళ వ్యాధి విభాగం) పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాలకు సంబంధించిన పీజీ రెండవ సంవత్సరం విద్యార్థిని కొండేపాటి మౌనీష శాస్త్రీయ పేపర్ ప్రదర్శనల్లో విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఫాదర్ మోసెస్ ఆమెని పుష్ప గుచ్ఛం, సర్టిఫికెట్ అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డి. అరుణ్, పెరియోడొంటోలజి విభాగాధిపతి డాక్టర్ పి. అరవింద్ కుమార్,సాఫ్ మెంబర్స్ డాక్టర్ పి. హరిష్ ప్రభుదేవ్ అభినందించారు.

వైసీపీ విజయానికి కృషి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వైయస్సార్ పార్టీ విజయానికి కృషి చేస్తానని తొర్లపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండలంలో వైఎస్ఆర్సీపీ ఆవిర్భించినప్పటి నుండి పార్టీ కోసం పని చేస్తున్న యువ నాయకులు శ్రీనివాస్. ఈయన పార్టీ కోసం లక్ష్య దీక్ష, జల దీక్ష,ఫీజు పోరు, ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు, నిన్ను నమ్మం బాబు, బై బై బాబు. అనే కార్యక్రమంలకు ప్రత్యేక కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టారు. ఆయన కొయ్యలగూడెం పట్టణ బూత్ ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. దిప్పకాయలపాడు నుండి ఎర్రంపేట వరకు, కొయ్యల

గూడెం నుండి మద్ది ఆంజనేయ స్వామి గుడి వరకు పాదయాత్ర పాల్గొన్నారు. వివిధ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా తన వంతు కృషి చేశారు. గతంలో రెండు పర్యాయాలు మండల ప్రచార కమిటీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సారి కూడా కొయ్యలగూడెం మండల ప్రచార కమిటీ అధ్యక్షుడుగా బాధ్యతలుచేపట్టారు. పోలవరం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం బాలరాజు, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్య లక్ష్మి, ఏలూరు పార్ల మెంటు అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్ అదేశాలమేరకు కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షుడు గొడ్డాటి నాగేశ్వరరావు కొయ్యలగూడెం మండల ప్రచార కమిటీ అధ్యక్షుడుగా శ్రీనివాస్ ను నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జగన్ రౌడీ పాలనను తరిమికొట్టండి

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనను తరిమికొట్టాలని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పిలుపునిచ్చారు. మండలంలోని తోటపల్లి వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ స్థానుభూతిపరుడు, చంద్రబాబు అభిమానులు మరణించడంతో వారి కుటుంబ సభ్యులు బెజవాడ రామారావు, పలగాని చంద్రయ్య, శ్రీరాములమ్మ కుటుంబ సభ్యులను నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారధితో కలిసి పరామర్శించి అండగా

ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పాలన పోయి, గంజాయి రాష్ట్రం వచ్చిందని గంజాయి పాలనను మహిళలు తరిమికొట్టాలన్నారు. గంజాయి, నాసిరకం మద్యం, మత్తు పదార్థాలు విచ్చలవిడిగా లభించడం వల్ల యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణకరువైందన్నారు. ప్రభుత్వ భూములు తాకట్టు పెడుతూ, అప్పులు చేసి, ప్రైవేటు భూములను జగన్ రెడ్డి, అతని అనుచరులు ఆక్రమించుకోవడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి జగన్ అరాచకాలు అంతం అవ్వాలంటే టిడిపి, జనసేన, బిజెపిని గెలిపించాలని కోరారు. మహిళలు, యువత, అన్ని వర్గాల అండదండలతో రాబోయే ఎన్నికలలో చంద్రబాబు ప్రజా పాలన తెచ్చుకోవాలని కోరారు.

జనంలోకి జనసేన

విశాలాంధ్ర-నరసాపురం : పట్టణంలోని 28వ వార్డు శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి గుడి దగ్గర నుండి మన కోసం మన నాయకర్ కార్యక్రమం నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, గంటా కృష్ణ, బొమ్మిడి కృష్ణమూర్తి, తోట నాని, బెల్లంకొండ నాయుడు, కూనపరెడ్డి రామకృష్ణ, పోలిశెట్టి సాంబ, దేశినీడి గంగాధర్, పసుపులేటి అభి, గణేశ్న శ్రీరామ్, పోలిశెట్టి నళిని, ఒడుగు ఏసు, పులపర్తి రాంబాబు, భారతి సురేష్, పులి భుజంగరావు, అడ్డాల రమేష్, మంచే శ్రీను, మానేపల్లి సాయి, ఆచంట అభి, చిక్కాల ఆంజనేయులు, చిక్కాల వెంకటేష్, చెరుకువాడ శ్రీను, దొడ్డిపట్ల మణికంఠ, ఆచంట శ్రీను, జడ్డు నాగబాబు, గరగ రాజేంద్ర, వాదనపు వరప్రసాద్, దేవిరెడ్డి ధర్మారావు, పాకిల కిరణ్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

85శాతం హామీలు ఎగ్గొట్టిన జగన్ రెడ్డిని ఓడించాలి

విశాలాంధ్ర-నరసాపురం: సంపూర్ణ మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై మాట తప్పి మడం తిప్పి, నాసిరకం మద్యం పోసి 30 వేల మంది ప్రాణాలు తీసి, 35 లక్షల మంది ఆరోగ్యాన్ని నాశనం చేసిన జగన్ రెడ్డి పార్టీని ఓడించాలని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి

శిరిగినీడి పిలుపునిచ్చారు. జగన్ రెడ్డి మ్యానిఫెస్టో, పాదయాత్ర హామీల్లో 85 శాతం విఫలమయ్యాడంటూ నర్సాపురంలో గురువారం విలేఖరులతో మాట్లాడారు. జగన్ రెడ్డి పోస్తున్న నాశిరకం మద్యం కారణంగా మహిళల మాంగల్యాలు మంటగలిసి కుటుంబాలు చితికిపోతున్నాయన్నారు. విద్యుత్ రేట్లు 9సార్లు పెంచి రూ.64 వేల కోట్లు భారం మోపారని విమర్శించారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారాన్నారు. మెగా డిఎస్సీని దగా డిఎస్సీ చేశారని ఎద్దేవా చేశారు. ప్రతి జనవరి లో జాబ్ క్యాలండర్ హామీకి విరుద్ధంగా జాబ్ లెస్ క్యాలండర్ చేశాడని, ఇసుక రేట్లు నాలుగు రెట్లు పంచి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధి దెబ్బ తీశాడని రాజ్యలక్ష్మి మండిపడ్డారు. ఇసుక అక్రమ వ్యాపారంలో జగన్ రూ.50 వేల కోట్లు లూటీ చేశాడని, బూటకపు సంక్షేమ పథకాలతో రూ.10 ఇచ్చి తొంబై రూ.90 దోచుకుంటున్నాడని రాజ్యలక్ష్మి విమర్శించారు. వారంలో రద్దు చేస్తానన్న సి. పి. ఎస్ హామీపై మాట తప్పాడన్నారు. ఇలా 85శాతం హామీలు అమలు చేయకపోగా.. 99శాతం చేశానని జగన్ రెడ్డి అబద్దాలు చెపుతున్నాడని రాజ్యలక్ష్మి ఆక్షేపించారు. 130కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి అని.. అందుకే జగన్‌ని ఇంటికి పంపించడానికి ప్రతీ ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కార్యదర్శి తాయారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లా పద్మావతి, బండి స్వర్ణలత, తోట భారతి, సుంకర రాజకుమారి, తోట అరుణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులతో ఆత్మీయ పరిచయం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య ఆధ్వర్యంలో ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ , చింతలపూడి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, గురువారం పట్టణంలోని పలువురు వైసీపీ నాయకులను సాదరంగా కలిసి తన గెలుపునకు సహకరించాలని కోరారు. మున్సిపల్

వైస్ చైర్ పెర్సన్ కంచర్ల వాసవీ రత్నం ను ఆమె ఇంటివద్ద కలిసి తమ గెలుపుకు సహకసరించాలని కోరారు .గోకులపారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గూడపాటి రాధాకృష్ణ ఇంటివద్ద రాధాకృష్ణను కలిసి పార్టీ గెలుపుకు సహకరించాలని కోరారు .స్థానిక 4వ వార్డు ఇందిరా నగర్ కాలనీ (కొత్తపేట)లో సచివాలయ కన్వీనర్ చిప్పాడ వెంకన్న ను కలిసి వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజును ప్రజలకు పరిచయం చేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు .ఆరో వార్డు ప్రాంతంలో రామాలయ చైర్మన్ పాములపర్తి శ్రీను ఇంటి వద్ద నుండి ఈ సేవా సెంటర్ వరకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి బివిఆర్ చౌదరి,మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పార్టీ నాయకులు మండవల్లి సోంబాబు, మేడవరపు విద్యాసాగర్, ముప్పిడి శ్రీను, కౌన్సిలర్లు పిపిఎన్ చంద్రరావు, ఉగ్గం దుర్గాప్రసాద్, అయినాల వెంకటరమణమూర్తి, సంకు సురేష్, నేకూరి కిషోర్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు బత్తిన చిన్న, సోమేశ్వరరావు, శ్యామ్, గెద్దాడ శ్రీను, షేక్ అమీర్, పటాన్ పర్వీజ్, మహమ్మద్ కబీర్, మహమ్మద్ ఆఫీస్, పళ్ళ వెంకటరమణ, గగ్గల కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రజల ఆరోగ్య ప్రదాతలు పీఎంపీలు

విశాలాంధ్ర - పెంటపాడు: గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందేందుకు ఇబ్బంది పడే పేదలకు ఆరోగ్య ప్రదాతలు పీఎంపీలు అని తాడేపల్లిగూడెం నియోజకవర్గం అసెంబ్లీ

ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ కొనియాడారు. తాడేపల్లిగూడెం, ముదునూరుపాడు పీఎంపీల ఆత్మీయ సమావేశం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ అధ్యక్షతన గురువారం పీఎంపీల అసోసియేషన్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలందరికీ పిఎంపీలు దేవుళ్ళని, అటువంటి పీఎంపీలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. తనకు పిఎంపిలంతా మద్దతు ప్రకటించాలని, తాను మున్సిపల్ చైర్మన్‌గా చేసినప్పుడు అందరికీ అందుబాటులో ఉన్న సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా పి.ఎం.పి సంఘ నాయకులు తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

కామినేని శ్రీనివాస్

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరిస్తామని, కొల్లేరు సరస్సు ప్రధాన సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆయన నివాసం వద్ద గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వల్ల ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకున్నారని అన్నారు. పోలీస్ స్టేషన్ లో ఎన్ని ఇబ్బందులు పెట్టారో తమ దగ్గర వీడియోలతో సహా ఉన్నాయని చూపిస్తానని అన్నారు. ప్రతిపక్షాలే గాని అధికార పార్టీ వాళ్ళే గాని రకరకాలుగా పోలీసులు ద్వారా ఇబ్బంది పెట్టారని అధికారం ఉందని రెచ్చిపోతున్నారని అన్నారు. ఎంత మందిని భయపెట్టారో తనకు తెలుసని అన్నారు. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పుట్ట మహేష్ యాదవ్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో తనను మీ బిడ్డగా మీలో ఒకడుగా మీ తమ్ముడుగా మీ అన్నగా ఒక్కసారి ఆశీర్వదించమని కోరారు. భలే యేసురాజు, బి.కే.యం నాని,కొల్లి వరప్రసాద్ బాబి కూటమి నాయకులు,కార్యకర్తలు,తది తరులు పాల్గొన్నారు.

యువత ఉపాధికి పరిశ్రమలు : సునీల్



విశాలాంధ్ర - జగ్గంపేట : యువత ఉపాదికి ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్ల మెంట్ అభ్యర్ధి చలమశెట్టి హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజక వర్గ కార్యకర్తల సమావేశం గురువారం పాత వెంకట నాగ పబ్లిక్ స్కూల్ లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అందరికీ సంక్షేమ ఫలాలు అందించారన్నారు. జగన్ మ్యాని ఫెస్టోతో పాటు, తాను ప్రత్యేకంగా మ్యానిఫెస్టోను రూపొందించానన్నారు. కాకి నాడ పార్లమెంట్ పరిధిలో గ్రామాల అభివృద్ధికి రూ.400 కోట్లు నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం, వైసీపీ నేతలు రాంజీ పాల్గొన్నారు.

గెలుస్తాం.. నగరాన్ని అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - రాజ మహేంద్రవరం : ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధిం చేదీ... అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిం చేదీ తామేనని రాజ మహేంద్రవరం నియోజక వర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. 24వ డివిజన్‌లో కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో గురువారం ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయ కులు క్షత్రియ బాల సుబ్రహ్మణ్యం సింఘ్, కురగంటి సతీష్ తదిత రులతో కలిసి డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం సాగించారు. త్వర లో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓట్లు వేసి విజయం చేకూర్చాలని కోరారు. కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి చంద్ర బాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మనం ప్రశాంతంగా జీవించగల మని, మనకు సుపరిపాలన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల రాష్ట్ర నాయకులు కర్రి కాశి, కర్రి సూర్య నాయుడు, బెజవాడ వెంకట స్వామి, కర్రి గాయత్రి, గణేష్, మిథున్, పుష్ప రాజ్, రొక్కం వరలక్ష్మి, పి రాజేష్, లలిత్ కుమార్ జైన్, పి రుద్రయ్య, సంజయ్, హరిశెట్టి జైన్, వసంత్, ఎం సునీల్, పి సతీష్, శివ, జయరామ్, రొక్కం రాజేష్, రొక్కం ఉమా అధిక సంఖ్యలో పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కాపు కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి నిధులివ్వడం అవాస్తవం

విశాలాంధ్ర - ఆలమూరు : కొత్తపేట నియోజక వర్గం ఆల మూరు కాపు కళ్యాణ మండపానికి కాపు కార్పొరేషన్ ద్వారా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి గత ప్రభుత్వంలో రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయించారని వైసీపీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందని, వైసిపి కాపు నాయకులు ఆత్మాభిమానంతో మాట్లాడాలని శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి రామానుజుల శేషగిరిరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక కాపు కళ్యాణ మండపం వద్ద కాపు సంఘం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జరిగిన వాస్తవాలను ప్రజలకు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు కొత్తపేట నియోజకవర్గంలో ఆలమూరు. చొప్పెల్ల, అవిడి కాపు కళ్యాణ మండపాలకు కోటిన్నర రూపాయల నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పోరాడి తీసుకొచ్చారన్నారు. అయితే ఆలమూరులో స్థలం సమస్య వచ్చిందని మేమంతా చెరువు గట్టు పక్కన గోతులు, తుప్పలతో ఉన్న స్థలాన్ని పరిశీలించి సాధ్యం కాదని ఊరుకున్నామన్నారు. అయితే బండారు మాత్రం ఊరుకోకుండా కోటి న్నర విలువైన ఆ భూమికి అధికారుల ద్వారా అన్ని అనుమతులు తీసుకొచ్చారన్నారు. అనంతరం అప్పటి డిప్యూటీ సీఎం నిమ్మకాయల చిన రాజప్పతో శంఖుస్థాపన చేయించినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే జగిరెడ్డిని ఆహ్వానించామన్నారు. ఆ సందర్భంగా తమ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని నిధులు తీసుకొచ్చి కళ్యాణ మండపం పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే వైసిపి అధికారంలోకి వచ్చిన ఏమాత్రం ప్రభుత్వనిధులు మంజూరు చేయకపోవడంతో తామంతా చందాలు వేసుకుని రూ.30 లక్షలతో చాలా వరకు పూర్తి చేసామని వివరించారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని నిధుల కోసం ఎన్నిసార్లు అడిగినా ప్రయోజనం ఉండేది కాదన్నారు. ఈ నిధుల కోసం మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఎప్పుడు రమ్మంటే అప్పుడు మేమంతా పార్టీలను పక్కన పెట్టి ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని అడగడానికి వెళ్ళామన్నారు. కాపు కళ్యాణ మండపానికి నిధుల వస్తా యనే ఆశలు అడియాసలు అయ్యాయి అన్నారు. పూర్తి చేసిన కళ్యాణ మండపాన్ని ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేని ఆహ్వానించామన్నారు. ఆయన వట్టి చేతులతో వస్తే బాగుండదని రూ.15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు కాగితాలు చూపించారన్నారు. ఆ కాగితాలు చూపించి ఎనిమిది నెలలు కావస్తున్నా నిధులు మాత్రం రాలేదన్నారు. ఇప్పుడు ఎందుకు రాలేదని అడుగుతుంటే ఎన్నికల కోడ్ వచ్చింది అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో కోడ్ వస్తుందని అందరికీ తెలుసని నియోజకవర్గంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డికు నచ్చిన పనుల్ని మంజూరు చేయించి ఒక్క కాపు కళ్యాణ మండపానికి కోడ్ అడ్డు వచ్చిందని చెప్పడం ఎంతవరకు సమంజసమో ప్రతి కాపు నాయకులు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కళ్యాణ మండపం ప్రారంభోత్సవంకు నిధులు, స్థలాన్ని మంజూరు చేయించిన బండారు సత్యానందరావు వస్తే జగ్గిరెడ్డి రానని అలకబూనారని, అయితే నిధులు వెనక్కి పోతాయి ఎందుకొచ్చిన గొడవ అని చల్లా ప్రభాకరరావు సర్ది చెప్పడంతో మనసు చంపుకుని బండారు ఫ్లెక్సీలను రాత్రికి రాత్రి తొలగించి పక్కన పెట్టి మరి ఈ ప్రారంభోత్స కార్యక్రమం చేపట్టామన్నారు. జగ్గిరెడ్డిని ఎంతో ఘనంగా స్వాగతం పలికి గజమాలతో కాపులంతా సత్కరించామన్నారు. అయినప్పటికీ కాపులపై కనికరం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలు నిజమో కాదో తెలుసుకొని అన్ని పార్టీలలో ఉన్న కాపునాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని దీనిని రాజకీయాలు అంటకట్టవద్దని శేషగిరిరావు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రామానుజనుల శేషగిరిరావు, మానేపల్లి శ్రీనివాస్, చల్లా వెంకటేశ్వరరావు, సిరిగినేడి పట్టాభి, చల్లా సత్తిబాబు, కొమ్మి శెట్టి మాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో ప్రతి గడపకు సంక్షేమం

విశాలాంధ్ర - అమలాపురం : ఐదేళ్లలో వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు, రాష్ట్రం ఎన్నో విధాలుగా నష్ట పోయిందని తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్ల మెంటు అభ్యర్థి హరీష్ బాలయోగి విమర్శించారు. ఈ పరిస్థితి పూర్తిగా మార్చడంతో పాటు ప్రతి గడపకు సంక్షేమం, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చడం టీడీపీ,జనసేన,బీజేపీ ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు. ప్రజలంతా దీనిని గమనించి, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన అమలా పురం ఎమ్మెల్యే అభ్యర్థి అయితాబత్తుల ఆనంద రావుతో ఉప్పలగుప్తాం మండలం ఎస్ కొత్తపల్లి గ్రామంలో గురువారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి, టీడీపీ సారధ్యంలో ఏర్పాటు కానున్న ప్రజా ప్రభు త్వంలో అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆరు గ్యారంటీల మేనిఫెస్టోను అందజేసి, వాటి ఆవశ్యకతను తెలియజేశారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - తాళ్ళపూడి : వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులకు మంచి ఆరోగ్యం కలగడానికి, వడ దెబ్బకు గురి కాకుండా ఉండడానికి పోచవరంలో వాత్సల్య మెడికల్ షాప్ యజమాని మల్లిపూడి చిన వీర్రాజు రాగోలపల్లి లో పాఠశాల విద్యార్థులకు మజ్జిగ అందించడానికి ముందుకు వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ మేరకు దాత మల్లిపూడి చిన వీర్రాజు పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయునికి అందజేసిన మజ్జిగను దాత చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు మజ్జిగ దాత వితరణకు కృతజ్ఞతలు తెలిపారు. దాత మల్లిపూడి చిన వీర్రాజు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా విద్యార్థులు వడ దెబ్బకు గురికాకుండా మజ్జిగ ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజమండ్రికి వరం భరత్ : మార్గాని సుశీల



విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాజమండ్రికి ఎంపీ మార్గాని భరత్ రామ్ ఒక వరమని ఆయన వల్ల అభివృద్ధి జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మార్గాని సుశీల కొనియాడారు.ఆమె మీడి యాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీ, మోరం పూడి ఫ్లైఓవర్, పార్కులు, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. ఆదిరెడ్డికుటుంబం మేయర్,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులు చేపట్టినా ఒక్కరికీ కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదన్నారు.భరత్ ఏకంగా 40 వేల మందికి ఇటీవల ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేశారని సుశీల గుర్తు చేశారు.అభివృద్ధి పనుల్లో భరత్ 25 శాతం కమీషన్ తీసుకుంటారని టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భరత్ కమీషన్లకు కక్కుర్తిపడే వ్యక్తి కాదన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణానికి భరత్ చేసిన కృషి అందరికీ తెలుసన్నారు. భరత్‌ను విమర్శిస్తే సహించేది లేదన్నారు.గతంలో ఎవరూ చేయని విధంగా భరత్ రాజమహేంద్రవరం ను అభివృద్ధి చేస్తున్నారని సుశీల చెప్పారు.టీడీపీ నాయకులు అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

దొరబాబుని కలిసిన గిడ్డి సత్యనారాయణ

విశాలాంధ్ర - అల్లవరం : బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబుని జనసేన పి గన్నవరం అభ్యర్థి గిడ్డి సత్య నారాయణ గురువారం కోమరగిరి పట్నంలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పి గన్న వరంలో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. టిడిపి, బీజేపీ నాయకులు తనకు మద్దతు నిచ్చి ఎన్నికల ప్రచారంలో ముందుండి నడిపించాలని సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

కష్టపడే వారికి గుర్తింపు ఉంటుంది : సుబ్బారావు

విశాలాంధ్ర - రౌతులపూడి : పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ప్రత్తిపాడు వైయస్సార్ పార్టీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలో పార్టీ వెన్నంటి ఉండి పార్టీకి విశేష కృషి చేసిన వారిని గుర్తించి పార్టీ పదవులతో గౌరవించిందని వరుపుల సుబ్బా రావు తెలిపారు. వైయస్సార్సీపి పార్టీ జిల్లా కార్యదర్శిగా మల్లవరం గ్రామానికి చెందిన కాకి లక్ష్మణమూర్తి(నాని), వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా గొల్లు వెంకటరమణ, రౌతులపూడి మండల సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడిగా గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణను పార్టీ నియమించింది అని వరుపుల సుబ్బారావు తెలిపారు. పదవులు చేపట్టిన ముగ్గురిని మురుకుల సుబ్బారావు సాలువ కప్పి పూలమాల వేసి సత్కరించారు. పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పదవుల వల్ల మా మీద మరింత బాధ్యత పెరిగిందని కుమారిగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ అన్నారు.

రంజాన్ ప్రార్థనలో ఉమ్మడిఅభ్యర్థి దుర్గేష్

విశాలాంధ్ర - పెరవలి : ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ అల్లా ను ప్రార్థిస్తున్నానని టిడిపి జన సేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. గురు వారం పెరవలిలోని మసీదు వద్ద రంజాన్ సందర్భంగా జరిగిన ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే రోజులలో ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని అల్లాను ప్రార్థిస్తున్నానన్నారు.ఈకార్యక్రమంలో శేషారావు, బొగవల్లి ప్రసాద్, మీరావల్లి, కృష్ణమూర్తి, రామాంజనేయులు, శ్రీహరి రాంబాబు, ముస్లిం సోదరులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ మైనార్టీ ఉపాధ్యక్షుడిగా రమీజ్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కొలువుదిరింది అధ్యక్షులుగా ఎస్ వజురుద్దీన్ గారు ఉపాధ్యక్షుడిగా ఎండి రమీజ్, కార్యవర్గం ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వజురుద్దీన్ మాటా డుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు నాలుగు పర్సెంట్ రిజర్వేషన్ ఇచ్చి ఎంతో మేలు చేసిన ఘనత రాజ శేఖర్ రెడ్డిదని, తండ్రి గారి బాటలోనే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ముస్లింల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని నియోజకవర్గాల్లో ముస్లింల ఓట్లను వందకు వందశాతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులకు పార్లమెంట్ సభ్యులకు వేయించే విధంగా కష్టపడతామని తెలిపారు.

జీజీహెచ్ ఎంప్లాయిస్ జెఏసీ ఛైర్మన్‌గా మూర్తిబాబు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగుల వివిధ విభాగాలకు చెందిన సంఘాల జెఏసి ఛైర్మన్‌గా పాలపర్తి మూర్తిబాబు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం ఎపిఎన్‌జిఒ హెూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులు హాజరై వారి సమస్యల పరిష్కారం కొరకు ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని సంఘాల నాయకులను జెఏసిగా ఏర్పడి జెఏసి కమిటీని ఎన్నుకోన్నారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి వేలాది మంది రోగులు ప్రతి రోజూ వచ్చి ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ ఉంటారు. ఈ ఆసుపత్రిలో సుమారు అన్ని విభాగాలు కలిపి రెండువేల మంది ఉద్యోగులు రోగులకు సేవలు అందిస్తూ ఉంటారు. వీరి సమస్యలు పరిష్కారం కొరకు వివిధ సంగాలు అన్ని ఒక వేదికపైకి వచ్చి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జెఏసి ఛైర్మన్‌గా మినిస్టీరియల్ ఎం ప్లాయిస్ అధ్యక్షుడు పాలపర్తి మూర్తిబాబుని యాకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు అసోసియేషన్ కన్వీనర్‌గా ఎపిఎంఐయు జీజీహెచ్ కెకెడి అధ్యక్షులు కట్టి మేను మోహనరావును జెఏసి గౌరవ అధ్యక్షులుగా డాక్టర్స్ అసోసియేషన్ అధ్య క్షులు డాక్టర్ జయదేవ్‌ను నియమించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో అందరూ కలిసి పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయని, పనిచేస్తూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ బాధ్యతలు తీసుకోవాలని, అదే విధంగా అందరూ కలిసి సిబ్బంది సమిష్టిగా ఉద్యోగుల భద్రత మరియు సంక్షేమం అక్ష్యంగా జెఏసి పనిచేస్తుందని ఛైర్మన్‌గా ఎన్నికైన మూర్తిబాబు, కన్వీనర్ కట్టిమేను మోహన్‌రావును పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్‌జిజిఒ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బుద్దిటి రామమోహన్‌రావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, వివిధ జిజిహెచ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీసీల కులగణన చేపట్టాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : బీసీల కులగణన చేపట్టి కేంద్ర ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవాలని బీసీ సంఘం జాతీయ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం కోసం తాము నిరంతరం పోరాడుతున్నామని అన్నారు. దేశంలో గల బీసీలకు కుల గణన చేపట్టాలని ఆయన డిమాండు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గు పాటి పురందేశ్వరి ఎన్డీఏలో తెలుగుదేశం జనసేన బిజెపి జండాలు వేరైనా తమ ఎజెండా ఒకటేనని పేర్కొంటున్నారని అన్నారు ఈ విషయంలో మిత్ర పక్షాలైన తెలుగుదేశం జనసేన బీసీల కుల గణన పై అభిప్రాయాలను వెల్లడించాలని అన్నారు. 2024 ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరిగే విధంగా రాజకీయ పార్టీలు ప్రయత్నించాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీల అభ్యున్నతికి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ 25 లక్షల పెంచారని ఆయన ఉదాహరిం చారు అమ్మఒడి నాడు నేడు వంటి కార్యక్రమాలు బీసీలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని ఆయన వెల్లడించారు. 2024 అసెంబ్లీ లోక్సభ ఎన్నికల్లో బీసీలకు వైసీపీ పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది అని అన్నారు 48 ఎమ్మెల్యే సీట్లు 11 ఎంపీ సీట్లు కేటాయించి బీసీల పట్ల తమ ప్రేమను చూపించిందని తెలిపారు 1990లో మండల కమిషన్ బీసీల గణన విషయాన్ని ఎందుకు విస్మ రించారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది అని ఉదహరించారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిన వైసీపీ పార్టీకి బీసీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనితను రాజమహేంద్ర వరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాసులు గెలిపించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు రాచమల్లు రాంబాబు పాల్గొన్నారు

ఏప్రిల్ 26నుంచి వేసవి శిక్షణా శిబిరం

విశాలాంధ్ర - రాజ మహేంద్రవరం : బొమ్మూరు నుండి కేశవరం రోడ్డులోని వెంకటనగరం దగ్గర రాజ మహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్లో ఏప్రిల్ 26 తేదీ నుంచి మే 25 తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు స్కూలు చైర్మన్ టి.కె. విశ్వేశ్వర రెడ్డి చెప్పారు. రాజమండ్రి, అలాగే పరిసర ప్రాంత విద్యార్థులు ఈ శిబిరానికి హాజరు కావచ్చని సూచించారు. ఉచిత ఏసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాజమహేంద్రి మహిళా కళాశాలలో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోబోటిక్స్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్, హ్యాండ్ రైటింగ్, కిక్ బాక్సింగ్, కరాటే, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్, వెస్టర్న్ డాన్స్, హార్స్ రైడింగ్, రైఫిల్ షూటింగ్, స్కేటింగ్, ఆర్చరీ లలో శిక్షణ ఇస్తామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 7:30 నుంచి 11. 30 గంటల వరకు శిక్షణ ఉంటుందని విశ్వేశ్వర రెడ్డి చెప్పారు. త్రీడి ప్రింటింగ్, డిజైనింగ్, బేసిక్ ఎలక్ట్రానిక్స్ సర్క్యూట్ లలో శిక్షణ ఉంటుందన్నారు. బెస్ట్ స్టూడెంట్ కి 30 వేల రూపాయల విలువైన బహుమతులు ఇస్తామని, పాల్గొన్నవాళ్ళు కూడా తాము తయారు చేసిన వస్తువులు తీసుకెళ్లవచ్చని ఆయన సూచించారు. ఇలాంటి అంశాలతో పెద్దఎత్తున వేసవి శిక్షణ శిబిరం తమ స్కూల్లోనే నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో రైఫిల్ షూటింగ్, ఆర్చరీ హార్స్ రైడింగ్ లలో రెండు సార్లు పోటీలు కూడా నిర్వహించామని విశ్వేశ్వర రెడ్డి గుర్తుచేశారు. కిక్ బాక్సింగ్, కరాటే, మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు శామ్యూల్ రాజు, రైఫిల్ షూటింగ్, ఆర్చరీ శిక్షకుడు సి.హెచ్ వేణు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కారు

విశాలాంధ్ర - సీతానగరం: ప్రభుత్వ నిబంధనలు వద్దు మా నిబంధనలు ముద్దు అంటున్న ప్రవేటు పాఠశాలల యాజమాన్యం. మండల వ్యాప్తంగా పేరుగాంచిన ప్రవేటు పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ నిబంధనలు తుంగలో తోకుతూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకూ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. అసలే పగటి పూట ఉష్ణోగ్రతలు ఊహించని స్థాయిలో గత నాలుగు రోజు లుగా పెరిగిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ విధంగా తరగతులు నిర్వ హించడం వలన విద్యార్థులు ఉక్కపోతకు గురి అవుతూ అనారోగ్యం పాలైయే అవకాశాలు అధికంగా ఉన్నాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు మండలంలో చాలా పాటశాలలు రేకు షెడ్లలలో నిర్వహిస్తున్నారు. దీనిపై మం డల వైద్యాధికారిణిని వివరణ కోరగా ప్రవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబం ధనలు పాటిస్తూ మధ్యాహ్నం12.30గంటల వరకూ మాత్రమే నిర్వహించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రకటన ఆచరణ జరుగుతుందో లేక ప్రకటనలకే పరిమితం అవుతుందో వేచి చూడాలి.

ఆదిత్య "ట్రిపుల్ ఈ" విభాగంలో వర్క్‌షాప్

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో "ట్రిపుల్ ఇ" విభాగం నందు " అధునాతన ఎంబెడెడ్ సిస్టమ్స్ "అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహిం చిన వర్క్ షాప్ విజయవంతంగా జరిగిందని ప్రిన్సిపాల్ డా మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ట్రైనింగ్‌లో ఎలక్ట్రానిక్ రంగంలో వినియోగించే ప్రోట్యూస్ సాఫ్ట్‌వేర్, 8051 మైక్రోప్రాసెసర్ రూపకల్పన, కీల్ సాఫ్ట్‌వేర్‌లోని ప్రోగ్రామింగ్ మరియు దాని అప్లికేషన్‌లను గురించి విద్యార్థులు నేర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థకు చెందిన బి మహీధర్ ఈ వారం రోజుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరిచి వారి ఉద్యోగాల సాధనకు మరింత దోహదపడ తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీన్ డా కెవిఎస్ఆర్ మూర్తి, విభాగం అధిపతి డా ఎన్వి శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ డా నాలది రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తపేటను అభివృద్ధి పథంలో నడిపిస్తా

బండారు సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో మెర్లపాలెం గ్రామంలోని జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మధూర్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈ అయిదేళ్ల జగన్ పాలనలో పన్నులు, అధిక ధరలతో పేదల రక్తం పీల్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కొత్తపేటలో ప్రకృతి వనరులను దోచుకుని ప్రజల సొమ్మును దోచుకున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితుల దృశ్యా సంపదను సృష్టించే తెలుగుదేశం, జనసేన, భాజపా ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కొత్తపేటలో ప్రకృతి వనరుల దోపిడీ అరికట్టి ప్రజల సొమ్మును కాపాడాలంటే వచ్చే ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థిగా హరీష్‌ను, అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని సత్యానందరావు కోరారు. హరీష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యిందని ఆరోపించారు. కేంద్రం నుండి వచ్చిన అరకొర నిధులే తప్ప అభివృద్ధి కోసం పోరాడి నిధులు తేలేని పరిస్థితి వుందని అన్నారు. జగన్ ప్రభుత్వం సొంత ప్రయోజనాల కోసమే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏనాడు కేంద్రాన్ని కోరింది లేదని అన్నారు. వచ్చే ఎన్నికలలో కొత్తపేటలో సత్యనందరావుని, పార్లమెంటులో తనను గెలిపిస్తే ఇరువురం కలసి కొత్తపేటను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హరీష్ అన్నారు. ఈకార్యక్రమంలో ఆత్రేయపురం మండల మరియు మెర్లపాలెం గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత మొదలగువారు పాల్గొన్నారు.

రన్‌ఫర్ జీసస్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ఏసు క్రీస్తు పునరుద్దారుడైన రోజును రన్‌ఫర్ జీసస్‌గా జరుపు కుంటున్నామని ప్రధాన మంత్రి 15 సూత్రాల మైనారిటీ సెక్షన్ జిల్లా రిప్రజెంటేటీవ్ జార్జి బాబు అన్నారు. రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ జాన్ వెస్లీ స్వగృహంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో జార్జి బాబు మాట్లాడుతూ ఈనెల 30న రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రతి ఏడాది రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నియోజవర్గంలోని క్రైస్తవులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. 30వ తేదీ ఉదయం టీచర్స్ కాలనీ నుండి ఈ రన్ ఫార్ జీసస్ కార్యక్రమం మొదలై జగ్గంపేట పట్టణంలో పలు వీధుల్లో ఈ ప్రదర్శన కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సుదర్శన్, విజయ్ రాజు పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థి సత్యనారాయణకు సన్మానం

విశాలాంధ్ర - మామిడికుదురు : పి గన్నవరం నియోజక వర్గం నుంచి ఉమ్మడి కూటమి తరపున జనసేన పార్టీ అభ్యర్థిగా నియమితులైన గిడ్డి సత్య నారాయణ ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. దీనిలో భాగంగానే గురు వారం మామిడికుదురు మండలంలోని టీడీపీ నేతలను మర్యాద పూర్వకంగా కలిశారు. లూటుకుర్రు గ్రామంలోనీ టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనం బాబు నివాసంలో ఏర్పాటు చేసిన పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరపున పి గన్నవరం జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తన విజయానికి అందరూ సహకరించాలని మద్దతు కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ నియోజక వర్గంలో అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తానని అన్నారు. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ అధికారంలోకి వచ్చేందుకు కష్టపడాలి అని అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గిడ్డి సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. కలసికట్టుగా పనిచేసి విజయ ఢంకా మోగించాలని సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, చుట్టుగుళ్ల కిషోర్, వర్ధినేని బాబ్జీ, జాలెం సుబ్బారావు, సుధాబాబ్జీ, పార్టీ నాయకులు, వివిధ గ్రామాల గ్రామఅధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ద్వారంపూడిని కలిసిన ఎమ్మెల్సీ కుడిపూడి

విశాలాంధ్ర - కాకినాడ : ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు కన్వీనర్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారా యణ రావు గురువారం సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. రానున్న ఎన్నికల్లో శెట్టిబలిజల తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన ఎమ్మెల్యే ద్వారంపూడికి హామీ ఇచ్చారు. కాకినాడ సిటీ నియోజ కవర్గంలో శెట్టిబలిజ కులస్తులకు అన్ని విధాల అండగా నిలిచి, కమ్యూనిటీ హాల్ నిర్మాణా నికి 630 గజాల స్థలం మంజూరు చేయడంతోపాటు రాజకీయంగా కూడా సముచిత ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా రాష్ట్రస్థా యిలో శెట్టిబలిజలకు రాజ్యసభను కేటాయించడంతో పాటు తమ సామాజిక వర్గ అభ్యు న్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. అందువల్ల కాకినాడ సిటీలో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఘనవిజయమే లక్ష్యంగా శెట్టిబలిచే సామాజిక వర్గం తరఫున త్వరలోనే విస్తృత ప్రచారం చేస్తామని ఆయన చెప్పారు. సిటీ ఎమ్మెల్యే ద్వారం పూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా శెట్టిబలిజ సామాజికవర్గం తనకు అండగా నిలిచిందని, రానున్న ఎన్నికల్లో కూడా ఇదే సహకా రాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి ద్వారంపూడి శ్రీకారం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సతీమణి మహాలక్ష్మితో కలిసి ముహూర్తం ప్రకారం ఉదయం 9.28 నిమిషాలకు పలు ఆలయాలను దర్శించారు. తొలుత జయేంద్రనగర్ లోని వినాయకుని ఆలయం, సాంబమూర్తినగర్‌లోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయం, వెంకట్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం, సూర్యారావుపేటలోని త్రిపురసుందరి ఆలయాలకు వెళ్ళి అక్కడ సతీసమేతంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు చోట్ల పట్టు వస్త్రాలతోపాటు ఎన్నికల ప్రచారం కోసం రూపొందించిన కరపత్రాలను కూడా ఉంచి భగవంతుని ఆశీస్సులు కోరారు. ఎమ్మెల్యే ద్వారంపూడి వెంట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక కాగలనన్న ధీమాను వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన ఐదేళ్ళలో కాకినాడ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. చేసిన అభివృద్ధి, ప్రజల ఆశీస్సులతో మరోసారి విజయం తనదేనన్నారు. నిత్యం ప్రజల సంక్షేమం కోసం పరితపించే సీఎం జగన్‌తోపాటు ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ద్వారంపూడి ప్రజలను కోరారు.

ఊపందుకున్న గీత ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : పిఠాపురం నియోజకవర్గంలో వైకాపా ఎన్నికల ప్రచారం రోజు రోజుకు పెరుగుతూ ఉంటుంది. దీనిలో భాగంగా యు కొత్తపల్లి మండలం గోర్స గ్రామంలో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఒక ప్రక్క భానుడి ప్రతాపం చూపిస్తున్న వెనుకడుగు వేసేది లేదంటూ వైసీపీ అభ్యర్థిని వంగా గీతా విశ్వనాథ్ ప్రచారం దూసుకుపోతుంది. ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఓటర్లను గీత ఆకర్షిస్తూ తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. గ్రామాల్లో ఆమెకు పూలదండలు వేసి హారతులు పడుతున్న మహిళలను గీత మాటలతో మంత్రముగ్ధులను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిన సురేష్ కుమార్, వైకాపా నాయకుడు ఆనాల సుదర్శన్, సర్పంచ్‌లు నక్క మణికంఠ, రావి రమేష్, బండి రాణి దావీదు, ఉమ్మిడి మేరీ జాన్, కర్రీ చిన్నారావు, మాజీ జెడ్పీటిసి వెంగళ సుబ్బారావు, సీనియర్ సొసైటీ అధ్యక్షులు గుంద్ర రాజబాబు, నాయకులు పెదిరెడ్ల కాశి, ఏసుబాబు, పి ఏసుబాబు, కారే శ్రీనివాసరావు, ఎలిగడ్ల శ్రీనివాసు, నాగరాజు, వి సతీష్, ఆదినారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వేంచేసియున్న జగన్మోహినీ కేశవ, గోపాలస్వామి దేవస్థానంలోని హుండీలను ఎమ్ రాధాకృష్ణ, కార్యనిర్వహణా ధికారి, శ్రీఉప్పలపాటి జానకీయమ్మ అన్నదాన సత్రం, పొడగట్లపల్లి గ్రామం, రావులపాలెం మండలం వారి పర్యవేక్షణలో తెరచి లెక్కించగా, 3 నెలల ఒక్క రోజుకి రూ.4,81,256/-లు వచ్చాయని, తదుపరి ఉమా కమండలేశ్వర స్వామి వారి దేవస్థానము హుండీలను తెరచి లెక్కించగా 3 నెలల ఒక్కరోజుకు రూ.1,25,966/-లు వచ్చిందని అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వరుపుల సుబ్బారావు

విశాలాంధ్ర - రౌతులపూడి : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎండలు కూడా లెక్కచేయకుండా ప్రత్తిపాడు వైఎస్సార్ పార్టీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు ప్రజలలో మమేకమై ప్రచారం సాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా మండలంలోని గురువారం ఉప్పంపాలెం, మరియు పి చామవరం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ప్రజలందరూ సుబ్బారావుకు బ్రహ్మరథం పట్టారు. ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. రెండు గ్రామాల ప్రజలు గడపగడపకు ఆయనకు హారతి పట్టారు. ఉప్పంపాలెం సర్పంచ్ వై కోటి బాబు, వై గిరి, క్రాంతి, వైయస్సార్ పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు, గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, బండారు బైరాగి, పిచామవరం ఎంపీటీసీ ఆర్ అప్పన్న బాబు, జి రాజు, జి కొండబాబు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.